క్లుప్తంగా

ముగిసిన మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు

గన్నవరం: స్థానిక స్రవంతి హైస్కూల్‌లో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు స్రవంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. డిస్ట్రిక్ట్ సైన్సు కోఆర్డినేటర్ పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలి

గన్నవరంరూరల్: మండలంలోని గొల్లనపల్లి గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొని మాట్లాడుతూ జగనన్న పాలనతో ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయలు అర్హులు లబ్ధి పొందారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు మోరం నాగరాణి, గ్రామ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గణపవరపు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన పెదపులిపాక విద్యార్థులు

పెనమలూరు: పెదపులిపాక గ్రామ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. విద్యా శాఖ రెండు రోజుల క్రితం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఎంపీయూపీ విద్యార్థులు నాయుడు యశ్వంత్, బిట్ర శ్యామ్, కోండ్రు అభి ఉత్తమ ప్రతిభ చాటడంతో మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలిచారు.ఈ సందర్భంగా గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి గుంటూరు శ్రీనివాసచౌదరి విద్యార్థులను అభినందించి ఉపాధ్యాయురాలు గ్లోరి మెటిల్డాను సన్మానించారు. ఈవో పద్మావతిదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో బాలికకు కిడ్నీ మార్పిడి

పెనమలూరు: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలిక వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొంది పూర్తిగా కోలుకుంది. వివరాల్లోకి వెళితే కానూరుకు చెందిన కొండపల్లి శ్రీనివాస్ కుమార్తె జాహ్నవి 9వ తరగతి చదువుతోంది. ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతుండటంతో తండ్రి శ్రీనివాస్ తన కిడ్నీ ఇవ్వటానికి సిద్ధపడ్డాడు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా గత జూలై నెలలో జాహ్నవికి విజయవాడలో కిడ్నీ మార్పిడి చికిత్స విజయవంతంగా చేశారు. కిడ్నీ ఆపరేషన్ చేయించుకుని పూర్తిగా కోలుకున్న జాహ్నవి తన తండ్రితో కలసి వచ్చి గురువారం తహసీల్దార్ శివయ్యను కలిసి సీఎం జగనన్నకు, ఎమ్మెల్యే పార్థసారథి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసింది.

కౌశల్-2023 పోస్టర్ ప్రజెంటేషన్‌లో వీరపనేనిగూడెం విద్యార్థుల సత్తా

గన్నవరంరూరల్: మండలంలోని వీరపనేనిగూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి తెలియజేశారు. ఆమె గురువారం మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన విజయవాడ ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో భారతీయ విజ్ఞాన మండలి వారు నిర్వహించిన కౌశల్-2023 పోస్టర్ ప్రజంటేషన్‌లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.సహజ, కె.మేఘన జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించటంతో పాటు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. వీరికి మొదటి బహుమతితో పాటు సర్టిఫికెట్లు, మెమెంటోలను ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.రవి అందజేశారన్నారు. ఇదే పాఠశాలలో చదువుతున్న ఎ.అరుణ, ఎస్.నిస్సీలహరి, ఎం.రేష్మా క్విజ్‌లో పాల్గొని ప్రతిభ చాటారని, వీరికి సర్టిఫికెట్లు అందజేశారన్నారు. గురుకుల పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులను ఆమె సత్కరించి వీరికి గైడ్‌గా వ్యవహరించిన రత్న భారతిని అభినందించారు.

డయాలసిస్ సేవలు అందుబాటులోకి తెస్తాం



ఉయ్యూరు: పెనమలూరు నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి సేవలను అందుబాటులోకి తెస్తామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తెలిపారు. ఉయ్యూరు పట్టణంలో రూ.49.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పీఏసీఎస్ భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. రూ.3.40 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వాసుపత్రి నూతన భవనాన్ని ప్రారంభించారు. కేడీసీసీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి మాట్లాడుతూ కేడీసీసీ సేవలను రైతులకు మరింత విస్తృతంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు బొప్పన భవకుమార్, ఎంపీపీ చీలి కల్పన, మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాన కొండలరావు, పీఏసీఎస్ చైర్మన్ జంపాన స్వామి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, మండల అధ్యక్షుడు దాసే రవి, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విప్లవాత్మక సంస్కరణలు

- ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి
- నియోజకవర్గంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



ఉయ్యూరు మసీదు సెంటరులో దివ్యాంగుడితో కేక్ కట్ చేయిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే పార్థసారథి



సనత్‌నగర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న సిద్దిఖ్, అన్నే శ్రావణ్‌కుమార్



గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు



హనుమాన్‌జంక్షన్‌లో సీఎం వైఎస్ జగన్ బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు



హనుమాన్‌జంక్షన్ ప్రధానరహదారుల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువత



నున్న హైస్కూల్ సెంటర్లో కేక్ కట్ చేస్తున్న మహిళా ప్రతినిధులు



మంతెనలో కూరగాయలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ నేత కొండవీటి వెంకట సుబ్బారావు

పెనమలూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక సంస్కరణలతో పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. ఆయన గురువారం కానూరులోని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు బొప్పన భవకుమార్, జెడ్పీటీసీ బాకీ బాబు, తాడిగడప పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా వేడుకలు

కానూరు 31వ వార్డులో వైఎస్సార్ సీపీ నేత సిద్దిక్ ఆధ్వర్యంలో పేద మహిళలు 150 మందికి చీరలు పంపిణీ చేశారు. తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, వేమూరి బాలకృష్ణ, మణికంఠ, తుమాటి శ్రీరాములు, లతీఫ్ చీరల పంపిణీలో పాల్గొన్నారు. సనత్‌నగర్ ఉర్దూ పాఠశాల వద్ద విద్యార్థులు కేక్ కట్ చేసి జగన్ మామయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. యనమలకుదురులో పార్టీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుమ్మడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో, పెదపులిపాకలో సర్పంచి గుంటూరు శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గంగూరులో అక్బర్‌పాషా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

గన్నవరంలో...

గన్నవరం: స్థానిక శాసనసభ్యుడు వల్లభనేని వంశీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మహానేత వైఎస్సార్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ జన్మదిన కేక్‌ను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, సర్పంచ్ నిడమర్తి సౌజన్య కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్‌రావు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు చిమట శ్రీనివాసరావు, పాములు యాదవ్, పార్టీ నేతలు పాల్గొన్నారు. మర్లపాలెంలో జన్మదిన కేక్‌ను ఎంపీపీ, సర్పంచ్ కట్‌చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనగాని రవి నేతృత్వంలో సీఎం జన్మదిన వేడుకలు జరిపారు.

ఉయ్యూరులో...

ఉయ్యూరు: ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రి, మసీదు సెంటరులో జరిగిన వేడుకల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కేక్ కట్ చేయించి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని పలు వార్డులతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు.

హనుమాన్ జంక్షన్‌లో...

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక విజయవాడ రోడ్డులోని వైఎస్సార్ సీపీ మండల కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన సీఎం జగన్ బర్త్‌డే కేక్‌ను ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, జేసీఎస్ ఇన్‌చార్జి అవిర్నేని శేషగిరిరావు కట్ చేశారు. ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్‌లు సరిపల్లి కమలాబాయి, కాకాని సంజయ్, పీఏసీఎస్ చైర్మన్‌లు దయాల విజయనాయుడు, మూల్పూరు ప్రభుకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అవిర్నేని శేషగిరిరావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

నున్నలో...

విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నున్న గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నున్న చెరువు సెంటర్లో ముందుగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, సర్పంచి కాటూరి సరళ, ఉపసర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జీతం శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచి భీమవరపు శివరామిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు బొంతు సరోజిని సాంబిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో హైస్కూల్ సెంటర్లో, దోబీ కాలనీలో, వెస్ట్ ఎలిమెంటరీ స్కూల్‌లో, వికాస్ కాలేజి రోడ్డులో వున్న మరనాత వృద్ధుల ఆశ్రమంలో, ఆర్‌సీఎం చర్చి సమీపంలో మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. పాతపాడులో కలపాల అబ్రహం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మరీదు బాలకోటేశ్వరావు, గ్రామ పార్టీ కన్వీనర్ శివరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు. పి.నైనవరం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి బొట్ట సోమయ్య, మాజీ సర్పంచి దావు కోటేశ్వరరావు, మండల మైనార్టీ కన్వీనర్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు. అంబాపురంలో గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, పార్టీ కోకన్వీనర్ తోడేటి బెంజ్‌మెన్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

రామవరప్పాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్‌లను కట్ చేశారు. రామవరప్పాడు సహకార బ్యాంక్ కార్యాలయ ఆవరణలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు కేక్‌ను కట్ చేశారు. అనంతరం బాటసారులకు పండ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్. వెంకటేశ్వరరావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దూరు రత్నం, వార్డు సభ్యులు, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు. ఎనికేపాడులో సర్పంచ్ రాచమల్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు ఆధ్వర్యంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి.



రామవరప్పాడు సొసైటీలో కేక్ కట్ చేస్తున్న కొమ్మా కోటేశ్వరరావు, ఎంపీపీ, జెడ్పీటీసీ

ఉంగుటూరులో...

ఉంగుటూరు: ఆత్కూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సరోజిని, మండల జేఏసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణ రెడ్డి కేక్‌ను కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉంగుటూరులో పింఛన్ లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

గన్నవరం రూరల్‌లో...

గన్నవరంరూరల్: మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు బండి ప్రభుదాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. టపాసులు పేల్చి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. బల్లిపర్రులో స్థానిక నాయకుడు పులపాక రాజారత్నం ఆధ్వర్యంలో నాయకులు మేచినేని బాబు, నాగనబోయిన గిరీష్‌రాజ్ తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కొండపావులూరు, కట్టుబడిపాలెంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మంతెనలో పేదలకు కూరగాయలు పంపిణీ

కంకిపాడు: మంతెన గ్రామంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ నేత కొండవీటి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో 150 మంది పేదలకు కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానికులు కొండేటి వెంకటేశ్వరరావు, వీరంకి గంగాధర్ రావు, మాదు వెంకటేశ్వరరావు, రూబెన్, లాం శివాజీ, హిస్టోరీ, కొండేటి డీలర్, నగళ్లం శ్రీనివాసరావు, లాం అభిషేలం, ఉప్పులూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమ పాలకుడికి జేజేలు



కంకిపాడులో స్థానిక ప్రజాప్రతినిధులతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

కంకిపాడు: సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కంకిపాడు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టిన రోజు పురస్కరించుకుని స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, నియోజకవర్గ పరిశీలకుడు బొప్పన భవకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, పార్టీ మండల అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ చైర్మన్ ఎం.కుటుంబరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, కమ్మ, సగర కార్పొరేషన్ డైరెక్టర్లు రామినేని రమాదేవి, నక్కా శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. ఉప్పలూరు పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ లాం సోనియా, నాయకులు నెరుసు సతీష్, లాం సురేష్ తదితరులు పాల్గొన్నారు. కుందేరులో ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నందిపాటి బిందుమాధవి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవితవ్యం

డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ



సీఎం జగన్ చిత్రాన్ని గీసి డీసీఎంఎస్ చైర్‌పర్సన్ స్నిగ్ధకు అందజేస్తున్న విద్యార్థి నవీన్

కంకిపాడు: జగనన్నతోనే రాష్ట్ర బంగారు భవితవ్యం ముడిపడి ఉందని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 20 వేల మంది విద్యార్థులకు, 1800 మంది వలంటీర్లు, ఉపాధ్యాయులకు రక్ష ఫౌండేషన్ ద్వారా స్వీట్లు పంపిణీ చేశారు. పెనమలూరు మండలం చోడవరం గ్రామంలో 51 కిలోల భారీ కేక్‌ను విద్యార్థులతో కట్ చేయించారు. హ్యాపీ బర్త్‌డే జగన్ మామయ్య అంటూ విద్యార్థులు సీఎం జగన్‌కు పుట్టినరోజు వేడుకలు జరిపారు. పెనమలూరు జెడ్పీ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సీహెచ్ నవీన్ నవరత్నాల పోస్టర్‌లో జగన్ ఫొటో ఉండేలా డ్రాయింగ్ గీసి డీసీఎంఎస్ చైర్‌పర్సన్‌కు అందించాడు. కార్యక్రమంలో చోడవరం సర్పంచ్ కాకర్ల వెంకటరత్నం, పెనమలూరు సర్పంచ్ లింగాల భాస్కర్‌రావు, మాదు శివప్రసాద్, మరీదు గురుప్రసాద్, గుడ్డేటి రాజా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్కూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ సరోజిని



సీఎం జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్ లబ్ధిదారులు

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ రవి, జెడ్పీటీసీ ఎలిజబెత్‌రాణి



పెనమలూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న సర్పంచి లింగాల భాస్కరరావు.



ఉంగుటూరులో ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సరోజిని

గన్నవరం: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చినట్లు ఎంపీపీ అనగాని రవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసానితో కలిసి ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులు థ్యాంక్యూ సీఎం, హ్యాపీ బర్త్ డే సీఎం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

పెనమలూరులో 247 ట్యాబ్‌లు పంపిణీ

పెనమలూరు: పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పేద విద్యార్థులకు 247 ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెనమలూరు గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, ఎంపీడీఓ సునీతాశర్మ, తహసీల్దార్ కట్టా వెంకట శివయ్య, ఎంఈఓలు కనకమహాలక్ష్మి, శేషగిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో ట్యాబ్‌ల పంపిణీ

ఉంగుటూరు: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎంపీపీ వల్లమూడి సరోజిని అన్నారు. ఉంగుటూరు జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం బైజ్యూస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడుకున్నప్పటికీ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సీఎం జగన్ ట్యాబ్‌లు అందజేస్తున్నారన్నారు. హెచ్‌ఎం సీహెచ్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కాటూరి వరప్రసాద్, ఎంపీడీవో శేషగిరిరావు, ఎంఈవో-2 సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు తీసుకువచ్చి, ప్రైవేట్ స్కూళ్లకు మించి మౌలిక, విద్యా బోధన సదుపాయాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ అన్నారు. స్థానిక నూజివీడు రోడ్డులోని బాపులపాడు జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఎంఈవో శ్రీరామ్ బాలాసింగ్ మాట్లాడుతూ మండలంలోని 8 ప్రభుత్వ, ఎయిడెడ్ హైస్కూళ్లు, యూపీ పాఠశాలలో చదువుతున్న 290 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి అవిర్నేని శేషగిరిరావు, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, పాఠశాల హెచ్‌ఎం తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా విద్యా బోధన

-ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



ఈడుపుగల్లులో విద్యార్థినులకు ట్యాబ్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

కంకిపాడు: కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన సాగుతోందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. నియోజకవర్గస్థాయిలో గురువారం మండలంలోని ఈడుపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యను వ్యాపారంగా మార్చి, ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, సర్పంచ్ పి.ఇందిర, ఎంపీటీసీ బూరగ బాలాజీ, ఎంపీడీఓ పి.అనూష, ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, అగ్రిబోర్డు డైరెక్టర్ నకరికంటి శేకర్, ఎంఈఓలు కనకమహాలక్ష్మి, కె.ప్రసాద్, శేషగిరిరావు, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, నాయకులు వీరమాచనేని శ్రీనివాసరావు, నాగదేశి బాలకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం పద్మావతి పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వెంకటేశ్వర స్వామి వ్రతం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక నూజివీడు రోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సామూహిక వెంకటేశ్వర స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. ఆలయ ట్రస్టీ కాకాని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాకాని అరుణ దంపతులు వ్రతంలో పాల్గొన్న భక్తులకు పూజా సామగ్రి పంపిణీ చేశారు.

కాల్వలో పడిన వ్యక్తి మృతి

పటమట(విజయవాడతూర్పు): మద్యం తాగి కాల్వ వద్దకు వెళ్లి కాలుజారి వ్యక్తి మృతిచెందిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామవరప్పాడులో చోటుచేసుకుంది. పటమట పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామవరప్పాడుకు చెందిన గుడాల వెంకటాచారి(54) బుధవారం రాత్రి మద్యం సేవించి రైవస్ కాల్వలో కాలుజారి పడ్డాడు. దీనిపై స్థానికుల పటమట పోలీసులకు సమాచారం ఇవ్వటంతో అక్కడికి చేరుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కాటూరు నుంచి సైకిల్‌పై శబరిమలకు

కంకిపాడు: దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప మాలధారులు సైకిళ్లపై శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఉయ్యూరు మండలం కాటూరుకు చెందిన గురుస్వామి సీతారామాంజనేయులు, పలువురు మాలధారులు గురువారం ఇరుముడి ధరించి శబరిమలకు సైకిళ్లపై పయనమై వెళ్లారు.